వాతావరణానికి
అనుగుణంగా
వేడిమి
సమకూర్చుంది




విశిష్టమైన థర్మోస్టాట్
35° నుండి 85°
సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత
స్థాయి

25 లీటర్ల విన్నస్థాయి
విలువైన మరియు
15, 25, 35, 50 లీటర్ల
సమతల రకాలు
తెలుపు, చాక్‌లెట్, పింక్,
ఆకుపచ్చ, నీలి రంగులలో
లభిస్తాయి.

2, 3, 6, 10 లీటర్ల
స్థాయి ఇన్‌స్టెంట్
గీజర్లుకూడా లభిస్తాయి



JOHNSON®
వాటరు హీటరు
మీ అభిరుచికి తగిన వేడిమి
కోసం వెలుపల థర్మోస్టాట్ కలిగిన
భారతదేశపు మొట్టమొదటి
మరియు ఏకైక వాటరు హీటరు

Blumac Electricals India

Parade/BEI/8828

ఆంధ్రప్రదేశ్‌లో మార్కెట్ చేయువారు :
Mahavir Enterprises
5-9-1115, కాంచన జంగా కాంప్లెక్స్, కింగ్ కోటిరోడ్
హైదరాబాద్ 500 001 ఫోన్ : 231 198/231 747

# సర్వర్ దేవుడు




ఆ ఊరికి ట్రాన్స్‌ఫరయిన నాలుగు రోజుల్నించీ వాసుదేవరావు హోటల్‌లోనే భోజనం. భోజనం ఫరవాలేదు కానీ కూరలే మరీ నూనె మొహం ఎరగనట్టు, కారం దయకి నోచుకోనట్టూ చప్పగా ఏడుస్తున్నాయి. ఇంటి దగ్గర వేపుళ్ళు తింటం అలవాటయినవాడిని కావడంతో ఆ కూరలు తినాలంటే ఇబ్బందిగా అనిపిస్తోంది. ఓ రోజు భోజనం చేస్తుంటే నాకు హఠాత్తుగా గుర్తుకొచ్చింది ఆ విషయం. ఒకసారి మిత్రుడు ప్రేమకుమార్‌ను చూద్దామని గుంటూరు వెళ్ళాను. వాడూ బ్రహ్మచారి కావడం మూలాన ఓ హోటల్‌లో మీల్స్ టికెట్స్ తీసుకున్నాడు. నన్ను కూడా వాడితోబాటే హోటల్‌కు తీసుకెళ్ళాడు. అందరికీ మామూలు కూరలు వడ్డించే సర్వర్ మాకు మాత్రం రెండు కప్పుల్తో బంగాళా దుంపల వేపుడు తీసుకొచ్చి ఇచ్చాడు. ఆశ్చర్యంగా చూస్తున్న నన్ను గమనించి చిరునవ్వు నవ్వుతూ వాడు మెల్లగా నా చెవిలో గొణిగాడు. మనకి కూరలు వడ్డించే సర్వర్‌కి నెలకో ఇరవై రూపాయిలు పడేస్తుంటాను. వాళ్ళ స్టాఫ్ కోసం చేసుకున్న వేపుడు నాకిస్తూ వుంటాడు. నా బుర్రలో ఓ ఆలోచన తళుక్కుమని మెరిసింది. తృప్తిగా శ్వాస పీల్చుకుని, భోజనం అయిందనిపించి బయటపడ్డాను. పాన్ షాప్ దగ్గర సిగరెట్ కాలుస్తూ నిలబడ్డాను. అప్పుడప్పుడు సిగరెట్ కాల్చుకోవడానికి ఆ సర్వర్ పాన్‌షాప్‌కు రావడం రెండు మూడుసార్లు గమనించాను నేను. ఓ అరగంట నిరీక్షణ తర్వాత ఆ సర్వర్ దేవుడు బయటకు వచ్చాడు. పాన్‌షాప్ దగ్గర ఆగకుండా ముందుకు సాగిపోతున్న అతని వెనకాలే నేనూ నడుస్తూ అతనితో మాటలు కలిపాను.

"ఎక్కడికయ్యా, బజారుకా!"

"ఈ రోజు రాత్రి 9 గంటల నుంచీ నాకు రెస్టుసార్! కాస్త బజారులో పనుండి వెడుతున్నాను!'

ఇంకో రెండు నిముషాలు సంభాషణ జరిగింతర్వాత అడిగేశాను.

"చూడనయ్యా! మీ స్టాఫ్ కోసం కాస్త నూనె, కారం బాగా వేసి వేపుళ్ళు చేసుకుంటూ వుంటారుకదా!"

అవునన్నట్టు తలూపాడతను.

"దాంట్లో రోజూ నా కోసం కాస్త వేపుడు తీసి ఇస్తూ వుండు. నీ కష్టం ఉంచుకోనులే" అంటూ ఇరవై నోటు తీసి ఇవ్వబోయాను. అతని చేయి ముందుకు రాకపోవడం చూసి సరిపోలేదేమోనని పర్సు లోంచి మరో పది తియ్యబోయాను. ఇంతలో అతని కంఠం వినిపించింది. "చూడండి సార్! నేను డిగ్రీహోల్డర్ని. నా పట్టాతో నాకుద్యోగం దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో నాకు ఈ ఉద్యోగం దొరికింది. ఇప్పుడు రెండు పూటలా చక్కగా తిండి తినగలుగుతున్నాను. మా ఇంటివాళ్ళకీ అంతో, ఇంతో సాయం చెయ్యగలుగుతున్నాను. నాకు తిండి పెడుతున్న మా యజమానికి ద్రోహం చెయ్యలేను సార్– క్షమించండి" వడివడిగా ముందుకు సాగిపోయాడతను. అతని సంస్కారానికీ, స్వామి భక్తికీ ఆశ్చర్యపోవడంతో పాటు మనసులోనే అతన్ని అభినందించాను. మర్నాటి నుంచీ వేరే హోటల్‌లో భోజనం చేయడం మొదలు పెట్టాను–

అక్కడ భోజనం బాగుంటుందని మాత్రం కాదు– అతనికి నా ముఖం చూపడానికి మనసొప్పక.

— శ్రీధర శ్రీరామకృష్ణ